క్లుప్తంగా

వంటసామగ్రి అందజేత



బాధితులకు వంట సామగ్రి అందిస్తున్న దృశ్యం

భీమవరం: పట్టణంలోని మెంటేవారితోటలో ఇళ్లు దగ్ధమై నష్టపోయిన ఆరు కుటుంబాలకు సీపీఎం ఆధ్వర్యంలో వండర్‌కిడ్స్ స్కూల్ యాజమాన్యం అల్లు రామకృష్ణ సహకారంతో గురువారం వంట సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బి.బలరామ్ మాట్లాడుతూ ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితులకు దాతలు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మెంటేవారితోట యూత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ



అనాకోడేరు హైస్కూల్లో విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేసిన దృశ్యం

భీమవరం అర్బన్: అనాకోడేరులోని డీఎన్నార్ జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి వెలుగు పథకం ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 25 మంది విద్యార్థులకు అంధత్వ లక్షణాలు ఉన్నట్లు గుర్తించి సర్పంచ్ జుత్తిగ కనకదుర్గా వర ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు మైనపు వెంకటేశ్వరరావు చేతులు మీదుగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతిలో విద్యార్థులు ఎంతోమంది కంటిచూపు లోపాలతో చదవలేక, వారి సమస్య చెప్పుకోలేక చదువులో వెనుకబడి పోయేవారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సమస్యను పరిష్కరించేందుకు కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ బి.షాలేమ్ రాజు, ఏఎన్ఎం బి.చాందిని, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చేపల దొంగకు జరిమానా

నరసాపురం: చేపల చెరువులో దొంగతనంగా రాత్రిపూట వలవేసి చేపలు దొంగతనం చేస్తున్నట్టు నేరం రుజువు కావడంతో యలమంచిలి మండలం చించినాడకు చెందిన గుజ్జల బెనర్జీకి రూ.2500లు జరిమానా విధిస్తూ గురువారం నరసాపురం జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్ తీర్పు చెప్పినట్టు కోర్టు లైజన్ ఆఫీసర్ కె.భాస్కరరావు చెప్పారు. అదే గ్రామానికి చెందిన రుద్రరాజు శ్వర వెంకటసత్యనారాయణరాజు తన చెరువులో ప్రతీరోజూ చేపలు ఎవరో పట్టుకుపోతున్నట్టుగా అనుమానం రావడంతో జూన్ 1, 2020న రాత్రిపూట చెరువు వద్ద కాపలా పెట్టడంతో బెనర్జీ వలతో చేపలు పడుతూ దొరికాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి యలమంచిలి ఎస్సై కె.గంగాధర్ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో కోర్టు శిక్ష వేసింది.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

తణుకు అర్బన్: కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తణుకు ఆర్టీసీ డిపో మేనేజరు సప్పా గిరిధరకుమార్ పేర్కొన్నారు. తణుకు డిపోలో గురువారం పంచారామాలకు సంబంధించిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిధరకుమార్ మాట్లాడుతూ ఈనెల 19, 26, డిసెంబరు 3, 10 తేదీల్లో తణుకు డిపో నుంచి పంచారామాలకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని చెప్పారు. ఈ బస్సులకు రిజర్వేషన్ సదుపాయం ఉందని పల్లె వెలుగు రూ. 700లు, అల్ట్రా పల్లెవెలుగు రూ. 800లు, ఎక్స్‌ప్రెస్ రూ. 900లు, అల్ట్రా డీలక్స్ రూ. 1000లు, సూపర్ లగ్జరీ రూ. 1100లుగా టికెట్ ధరలు నిర్ధారించినట్లు వివరించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ చేసుకునేలా అరుణాచలం, అయ్యప్ప భక్తుల కోసం శబరిమలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివరాలకు 98482 84384, రిజర్వేషన్ కోసం 94404 19144 నంబరులో సంప్రదించాలని కోరారు. ఈ సదవకాశాన్ని మాలదారులు, భక్తులు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సహకార సంఘాలు డిజిటల్ సేవలు అందించాలి

తణుకు టౌన్: బ్యాంకింగ్ రంగంలో వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సహకార సంఘాల వినియోగించుకుని సభ్యులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిధి, డిప్యూటీ రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు చెప్పారు. అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం వేల్పూరు సొసైటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసమావేశానికి సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సహకార డిప్యూటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సహకార వ్యవస్థలో డిజిటలైజేషన్ కోసం సాంకేతికతను వినియోగించాలని కోరారు. అసిస్టెంట్ డివిజనల్ సహకార అధికారి పీ వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు జీ సత్యనారాయణ, డీఎస్వీ కనక మహాలక్ష్మీ, కేవీ సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో జీ అజయ్ కృష్ణంరాజు పాల్గొన్నారు.



ఆకివీడు సచివాలయం-2లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జామి హైమావతి



కొండేపూడిలో పథకాల ప్రదర్శన బోర్డును ఆవిష్కరించిన ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు



చింతలకోటి గరువులో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా నాగమల్లేశ్వరరావు



రాయలంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు

జగన్‌తోనే నూరు శాతం న్యాయం

- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాల్లో నేతలు
- గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి ప్రదర్శన బోర్డుల ఆవిష్కరణ

భీమవరం (ప్రకాశంచౌక్): సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు నూటికి నూరుశాతం న్యాయం చేసిన ముఖ్యమంత్రి జగనన్నే మళ్లీ సీఎంగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా భీమవరం 10వ వార్డు సచివాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డులో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి పథకాలపై ప్రచారం చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి సభలో మాట్లాడారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. చెప్పిన హామీలను కాకుండా చెప్పని హామీలను అమలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డి పాలనను మళ్లీ మళ్లీ కోరుకుంటున్నారన్నారు. నాయకులు రేవూరి గోగురాజు, కరిముల్లా బాష, పాలవెల్లి మంగ, గంటా సుందర్‌కుమార్, వేంద్ర దుర్గ, ఏఎస్ రాజు, నల్లం రాంబాబు, కానుబోయిన వెంకటరమణ, అల్లూరి నాగవల్లి పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికి అండగా ప్రజలు

భీమవరం అర్బన్: ప్రతి కుటుంబానికి గత నాలుగున్నరేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా రూ.50 వేలు నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధి చేకూరడంతో ఏ ఇంటికి వెళ్లినా అభిమానంతో ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని, జగన్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు అండగా ఉన్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. రాయలంలో గురువారం ఏఎంసీ మాజీ చైర్మన్, పార్టీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన నాలుగో రోజు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి, అభివృద్ధిని గ్రామస్తులకు వివరించారు. ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, చెల్లబోయిన బుజ్జి, పంచదార శ్రీను, చినిమిల్లి నాగన్న, నరసన్న, కందుబోయిన వాసు, గెద్దాడ వెంకటరత్నం, అడబాల అర్జునరావు, పాలా సాయి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కావాలంటే జగనే కావాలి

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కావాలంటే మళ్ళీ సీఎంగా వైఎస్ జగన్ రావాలని జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు అన్నారు. తాడేరులో గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద సభలో గ్రామానికి అందిన సంక్షేమ లబ్ధి, జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహరావు, ఏడుకొండలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా అవినీతి అక్రమాలకు తావులేవు లేకుండా నేరుగా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారుల ఖాతాల్లో సంక్షేమ పథకాల లబ్ధి అవుతుండటంతో ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉభయ గోదావరి జిల్లాల కన్వీనర్ చినిమిల్లి వెంకటరాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, యువజన విభాగం నాయకులు నామన మహేష్, గూడపాటి పెద్దిరాజు, సంబలదీవి మోహన్, శిరిగినీడి ప్రసాద్, సామన బాబులు, సామన సత్యనారాయణ పాల్గొన్నారు.

అమలు చేసిన హామీలే జగన్‌ను మళ్లీ సీఎం చేస్తాయి

ఆకివీడు: గత నాలుగున్నరేళ్లుగా అమలుజేసిన హామీలే జగన్ మళ్లీ సీఎం చేస్తాయని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. స్థానిక ఉల్వర్తన్ పేటలోని సచివాలయం-2లో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. సచివాలయ ఆవరణలో డిజిటల్ బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ పథకం పారదర్శకంగా అందిందన్నారు. పార్టీలకతీతంగా, అవినీతికి తావులేకుండా పథకాల్ని వలంటీర్లు లబ్ధిదారులకు చేరవేశారని చెప్పారు. సీఎం బటన్ నొక్కిన వెంటనే వారి ఖాతాల్లో సొమ్ము జమ అయ్యేదన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న సీఎం జగన్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గుండా సుందరరామనాయుడు, సచివాలయ కన్వీనర్ అందే రాజబాబు, వార్డు ఇన్‌చార్జి అందే జలదుర్గ, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, షేక్ హుస్సేన్, వార్డు ఇన్‌చార్జ్‌లు కుంచాడ బాబ్జీ, తిప్పా దుర్గా భవానీ, కౌన్సిలర్ తిరుమారెడ్డి మాధవి పాల్గొన్నారు.



భీమవరం 10వ వార్డులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా నాగమల్లేశ్వరరావు అన్నారు. చింతలకోటి గరువులో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొని గురువారం ఆయన మాట్లాడారు. పేదల తరపున పెత్తందార్లతో యుద్ధం చేస్తున్నందుకు జగనన్న వచ్చాక ప్రతి పేదవాడు తలెత్తుకుని బతుకుతున్నందుకు.. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు చేస్తున్నందుకు, 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ అని వివరించారు. చింతలకోటి సచివాలయం పరిధిలో సుమారు రూ.30 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ దాసరి మహాలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, దాసరి మాణిక్యాలరావు, కె.జ్యోతి, గుబ్బల రాంప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

పాలకోడేరు: మన పిల్లల చదువు భవిష్యత్తు బాగుండాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలన్నా ముఖ్యమంత్రి జగన్ మనకు కావాలని ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటిరాజు) అన్నారు. కొండేపూడిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం జరిగింది. తొలుత సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బోర్డును ప్రదర్శించారు. ఎంపీపీ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకాలు అమలు కావాలంటే జగనన్న కావాలి అన్నారు. కుటుంబ సంక్షేమం ఆర్థికాభివృద్ధితోనే సాధ్యం అని గ్రహించిన జగనన్న ఆ దిశగానే అనేక పథకాలు అమలు చేశారని వివరించారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని స్వయంగా ఇంటింటికి వెళ్తుంటే చెబుతున్నారని, అందుకే మరల ముఖ్యమంత్రి జగనే కావాలని అన్నారు. సర్పంచ్‌లు చింతపల్లి వెంకటనారాయణ, కడలి విజయలక్ష్మి, బొక్కా రాంబాబు, పాలా శ్రీనివాస్, చింతపల్లి కొండలరావు, పాలా సత్యనారాయణ, కునుపూడి శ్రీనివాస్, అరటి కట్ల వీరాస్వామి పాల్గొన్నారు.

ప్రజాక్షేమమే జగన్ సంకల్పం

ఉండి: ప్రజలంతా సుఖసంతోషాలతో అభివృద్ధి పథంలో నడవాలని వారి సంక్షేమాన్ని కోరుకునే నిజమైన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యులు రణస్తుల కనకదుర్గ అన్నారు. ఉండి రెండో సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామపార్టీ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద సంక్షేమ ఫలాల వివరాల బోర్డును ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. అనంతరం ఉండి సెంటర్‌లో పార్టీ పతాకాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ ఎగురవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ వైఎస్ జగనే రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ప్రజలే చెబుతున్నారన్నారు. ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, రణస్తు మహంకాళి, ఎంపీటీసీ సభ్యులు వీరమల్లు సత్యవతి, గిరడ శ్రీను, రాయి సతీష్, అంగర రాంబాబు, జంపా నాగేశ్వరరావు, బొచ్చా అచ్చారావు పాల్గొన్నారు.



ఉండి సెంటర్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యులు కనకదుర్గ

జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమం

కాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు అన్నారు. జువ్వలపాలెంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. గ్రామంలో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. నాలుగున్నరేళ్లలో ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమాన్ని, అదేవిధంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. గ్రామంలో గడిచిన నాలుగున్నర ఏళ్లలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి రూ.19.69 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇదే విషయాన్ని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి గృహసారధులు వలంటీర్లు కన్వీనర్లు తెలియజేయాలని స్పష్టం చేశారు. సర్పంచ్ మీసాల రమణ, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, రుద్రరాజు రామకృష్ణంరాజు, ఉప సర్పచ్ కటారి లక్ష్మీపతి రాజు, ఎంపీటీసీ మీసాల శ్రీనివాస్, మండల కో-ఆప్షన్ సభ్యులు గుర్రం బెనహార్, ఆకివీడు ఏఎంసీ వైస్ చైర్మన్ గంట ఆనంద్ రావు, బోధనపు కన్నయ్య, సందీప్ పాల్గొన్నారు.



సంక్షేమ అభివృద్ధి బోర్డును ప్రారంభించిన దృశ్యం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉండి: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఎన్నార్పీ అగ్రహారం గ్రామ పంచాయితీ పరిధిలో అలాగే ఉండి, భీమవరం రోడ్డులోని పరిశ్రమలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ ఫీర్ అహ్మద్ గురువారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ఉణుదుర్రులో కార్తీక దీపోత్సవం

ఉండి: కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఉణుదుర్రులో గురువారం భక్తులు కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న శివాలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామంలోని చెరువులో మహిళలు భక్తిశ్రద్ధలతో దీపాలు వదిలారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేసారు.

19న పద్మశాలీ కార్తీక వనసమారాధన

పాలకొల్లు అర్బన్: పద్మశాలీ సంక్షేమ సంఘం కార్తీక వనసమారాధన ఆదివారం పెద సాయిబాబా గుడి రోడ్డులోపి శిడగం సత్యనారాయణ లే అవుట్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘ గౌరవాధ్యక్షుడు నీలంశెట్టి సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ మార్కెండేయ స్వామి ఉపాసకులు, పద్మశాలీ చరిత్ర ప్రవచకులు బ్రహ్మశ్రీ ప్రభాకర గురూజీ పాల్గొని కార్తీకవన భోజన విశిష్టతను తెలియజేస్తారని పేర్కొన్నారు. అలాగే విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి జాగు సత్యనారాయణ, డాక్టర్ నూలి సత్యనారాయణ, వింజుమూరి గాంధీలకు సత్కారం చేయనున్నట్లు ఆయన వివరించారు.

పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం



భీమవరంలో సాహిత్య రూపకం ప్రదర్శించిన విద్యార్థులు



యండగండిలో చిత్రలేఖనం, చెస్ పోటీల విజేతలతో నిర్వాహకులు



ఆకివీడులో చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

- కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు
- పలుచోట్ల విద్యార్థులకు పోటీలు, విజేతలకు బహుమతుల అందజేత

భీమవరం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా భీమవరం డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య, గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు, అడవి బాపిరాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాహితీ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ఇంద్రవిజయం అనే సాహిత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది. పీఎస్ఎం గరల్స్ హైస్కూల్ హెచ్ఎం జె.సుధారాణి, గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, కలిగొట్ల గోపాలశర్మ, దాయన సురేష్ చంద్రజీ, శ్రీ చెరుకువాడ వెంకట రామయ్య, చదువరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఎస్.నాగేశ్వరరావు, డి.రామనాగేశ్వరరావు, జి.శ్రీదేవి పాల్గొన్నారు.

విజ్ఞాన మార్గదర్శి గ్రంథాలయాలు

ఉండి: గ్రంథాలయాలు ప్రజలను విజ్ఞాన మార్గంలో నడిపించే మార్గదర్శులు అని సైకాలజిస్టు సీహెచ్ వీర్రాజు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉండిలో గ్రంథాలయ స్థాపకులు, పోరాటయోధులపై ఉండి జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. వీర్రాజు మాట్లాడుతూ నాడు గ్రంథాలయాల ద్వారానే ఎంతో విజ్ఞానాన్ని నేర్చుకుని గొప్పవారయ్యారన్నారు. ప్రజలను అన్ని రంగాల్లో జ్ఞానవంతులు చేయాలని ఆనాటి రోజుల్లో పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం వంటివారి విశేష కృషి చేసి గ్రంథాలయాలను స్థాపించారన్నారు. నల్లా సత్యకిరణ్‌ప్రసాద్, ఉపాధ్యాయులు మధుసూదనరావు, గ్రంథాలయ అధికారి జేవీ కృష్ణమూర్తి పాల్గొన్నారు. యండగండి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు చదరంగం, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విజేతలకు యండగండి కో-ఆపరేటివ్ బ్యాంక్ కార్యదర్శి సీహెచ్ రవికుమార్ బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి సీహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు

కాళ్ల: గ్రంథాలయాలు సమస్త విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ అధికారి కె.స్వరూపరాణి అన్నారు. మండలంలోని కాళ్ళ, కోపల్లె శాఖా గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం నిర్వహించారు. పలువురు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాళ్ళ, కోపల్లె పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్ని ప్రోత్సహించాలి

ఆకివీడు: గ్రంథాలయాల్ని దాతలు ప్రోత్సహించాలని, విద్యార్థులు, స్థానికులు నిరంతరం పుస్తక పఠనంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పలువురు ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. వారోత్సవాలు సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. గ్రంథాలయ ఉద్యమకారులు ఎస్ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసిన రీడర్స్ ఫోరం అధ్యక్షులు దాసరి వెంకట సత్యనారాయణ నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు అనురాధ, అను, శ్రీనివాస్, పురుషోత్తం, కిషోర్, విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ప్రతీ రోజూ గ్రంథాలయానికి వెళ్లి కొత్త పుస్తకాల్ని చదువుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. చిత్రలేఖన పోటీల్లో 553 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని దుంపగడప వీవీ.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పత్రికా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పత్రికలు చదవడం ద్వారా అన్ని రకాల విషయాలు తెలుస్తాయన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

చెస్ పోటీల్లో విష్ణు విద్యార్థుల ప్రతిభ

భీమవరం: కాకినాడ జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీల్లో ఒంగోలులోని రైజ్ కళాశాలలో నిర్వహించిన సెంట్రల్ జోన్ అంతర్ కళాశాలల మహిళల చెస్ పోటీల్లో భీమవరంలోని శ్రీవిష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ విమెన్ కళాశాల విద్యార్థినులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు చెప్పారు. విజేతలను గురువారం కళాశాలలో అభినందించిన సందర్భంగా వివరాలను విలేకరులకు వెల్లడించారు. చెస్ పోటీల్లో తమ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థినులు డి.సౌజన్య, సాయి వైష్ణవి, విమలా చిత్ర, కె.ఫ్లారిన్స్ విశేష ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారన్నారు. వీరిలో డి.సౌజన్య, సాయి వైష్ణవి, విమలా చిత్ర సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల చెస్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.సునీతను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

క్రైస్తవులు సేవాభావం కలిగి ఉండాలి

పాలకోడేరు: క్రైస్తవులు సాటి మానవుల పట్ల సేవాభావాన్ని కలిగి ఉండాలని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్‌సీసీ) రాష్ట్ర అధ్యక్షులు మేడిది జాన్సన్ ఉద్బోధించారు. గురువారం వేంద్ర సుబ్బారాజపురంలో ఎ.శ్యామ్‌బాబు చర్చిలో జరిగిన జిల్లా సమావేశానికి జాన్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలన్నారు. ఎన్‌సీసీ అన్ని రాష్ట్రాల్లో ఉందని, 17 రకాల సేవలు అందిస్తోందన్నారు. ఏడు నియోజకవర్గాలకు అధ్యక్షులను ఎన్నుకుని, నియామక పత్రాలను అందజేశారు. ఎన్‌సీసీ జిల్లా అధ్యక్షులు ఎ.శ్యాంబాబు, బి.జార్జి ముల్లర్, కార్యదర్శి ఓ.మనోజ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు కె.ప్రసాద్‌రావు, ఈద విజయప్రసాద్, గోపే సల్మాన్‌రాజు, మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేడిది జాన్సన్